**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 27 జనవరి 2025 పేజీలు : 9 వెల : 2.00

## మునిసిపాలిటీల్లో ప్రత్యేకాధికారుల పాలన...



రాష్ట్రంలోని 130 మున్సిపాలిటీల పాలక వర్గాల గడువు ఆదివారంతో ముగిసిన తరుణంలో సోమవారం నుంచి అవన్నీ ప్రత్యేకాధికారుల పాలనలోకి వెళ్లనున్నాయి.ప్రత్యేకాధికారుల నియామకానికి సంబంధించిన ఫైల్ ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేరింది. ఉత్తర్వులు కూడా సోమవారం నాటికి వెలువడే అవకాశం ఉందని పురపాలక శాఖ అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 142 మున్సిపాలిటీలుండగా, ఇటీవల అసెంబ్లీలో 12 కొత్త మున్సిపాలిటీలను ప్రభుత్వం ప్రకటించింది. వీటితో కలిపితే 154. అయితే 2020లో 130 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగాయి. వీటికి సంబంధించిన పాలక వర్గాల గడువు ఈ నెల 26తో ముగియనుంది. (ఇందులో కూడా కరీంనగర్, మేడ్చల్‌కు ఈ నెల 27 వరకు గడువు ఉంది.) వీటికి, కొత్తగా ఏర్పాటైన 12 మున్సిపాలిటీలకు కలిపి ఏప్రిల్ నాటికి ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. బీసీ కులగణనపై స్పష్టత వచ్చాక స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఊపందుకునే అవకాశం ఉంది. 142 మున్సిపాలిటీలలో 130 మున్సిపాలిటీలకు 2020లో ఎన్నికలు జరగ్గా, 2021లో జీహెచ్ఎంసీతోపాటు గ్రేటర్ వరంగల్, ఖమ్మం, అచ్చంపేట, కొత్తూరు, నకిరేకల్, సిద్ధిపేట, జడ్చర్ల మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. మరో నాలుగు మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించలేదు. అందులో ఏజెన్సీ పరిధిలో ఉన్న పాల్వంచ, మణుగూరు, మందమర్రితోపాటు జహీరాబాద్ ఉన్నాయి. పాలక వర్గాల గడువు ముగియడంతో రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 13 కార్పొరేషన్లలో పదింటికి ఈ ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. గ్రేటర్ హైదరాబాద్, గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ, ఖమ్మం నగర పాలక సంస్థలకు 2021లో ఎన్నికలు జరిగినందున ఇవి మినహాయించి మిగిలిన 10 నగరపాలక సంస్థలకు ప్రత్యేకాధికారులుగా కలెక్టర్లను నియమించే అవకాశం ఉంది. వీటితోపాటు మున్సిపాలిటీలకు ఆర్డీవో స్థాయి అధికారిని ప్రత్యేకాధికారిగా నియమించనున్నారు. వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించి పట్టణాల ప్రగతికి అవరోధం లేకుండా చూసే యోచనలో ప్రభుత్వం ఉంది.

## రెండు ఆటోలను ఢీకొట్టి లారీ బోల్తా
# ఏడుగురు దుర్మరణం



వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇనుప స్తంభాల లోడుతో వెళుతున్న లారీ అదుపుతప్పి రెండు ఆటోలను వెనుక నుంచి ఢీకొట్టింది.అనంతరం రోడ్డుపై బోల్తా పడింది. ఈ క్రమంలో లారీలోని ఐరన్ రాడ్లు ఆటోలపై పడ్డాయి. దీంతో ఆటోలు నుజ్జునుజ్జయ్యాయి. ఇనుప రాడ్లు మీద పడటంతో ఏడుగురు అక్కడికక్కడే మరణించారు.ఈ ప్రమాదంలో మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆటో డ్రైవర్ కాలు కూడా విరిగిపోయింది. ఇనుప రాడ్ల కింద మరికొందరు వ్యక్తులు ఉన్నట్లుగా తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. కాగా, ప్రమాదంలో మరణించిన వారిని మధ్యప్రదేశ్‌లోని భోపాల్ జిల్లా లలితానగర్‌కు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు.

## జమ్మికుంటలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన వాసవి క్లబ్



**–జెండా ఆవిష్కరించిన వాసవి క్లబ్ అధ్యక్షుడు అయితు రమేష్...**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్ జాతీయ జెండా ఆవిష్కరణ చేసి సభ్యులందరితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని హింసకు తావు లేకుండా అహింసతో ఏ సమస్యనైనా పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు. రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ ద్వారా నిరుపేదలకు విశిష్ట సేవలు అందిస్తామని దానికి వాసవి క్లబ్ సభ్యులంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్, కోశాధికారి రేణికుంట రాజు,జిల్లా బాధ్యులు తంగళ్ళపల్లి రాజ భాస్కర్,గందే ప్రవీణ్ వ్యాసానీ రమేష్ బాబు, గంప సురేందర్, రావికంటి మధుబాబు,రావికంటి నీలకంఠం, జెర్సీ సుద్దాల శ్రీనివాస్, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంస పత్రాన్ని అందుకున్న కొండం రాజయ్య యాదవ్



**భీమారం,జనవరి 26,(మనవార్త ప్రతినిధి)**:వరంగల్ కమిషనర్ రేట్ లో కమ్యూనికెషన్ విభాగం లో హొంగార్డుగా విధులు నిర్వహిస్తున్న కొండం రాజయ్య యాదవ్ కు అరుదైన గౌరవం దక్కింది.విధి నిర్వహణ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం వరంగల్ కలెక్టర్ సత్య శారదా చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయనను పలువురు రాజకీయ నాయకులు, కుల సంఘ నాయకులు అభినందించారు.

## ఆర్యవైశ్య యువజన సంఘం తరపున సంక్రాంతి ముగ్గుల పోటీల
# విజేతలకు బహుమతులు ప్రధానం...



**–మన వార్త దినపత్రిక తరపున బహుమతులతో పాటు మనవార్త షిల్డ్ అందజేత...**

**జమ్మికుంట, జనవరి26 (మనవార్త )**జమ్మికుంట పట్టణంలో ఆర్యవైశ్య యువజన సంఘం తరపున ఈ సంక్రాంతి ముగ్గులు పోటీల్లో విజేతలు మొదటి బహుమతి లెంకలపల్లి రాణి, ద్వితీయ బహుమతి చిదురాల కవిత, తృతీయ బహుమతి అయిత కళావతి మరియు కన్సల్టేషన్ బహుమతులు పుల్లూరి పావని,మాడ స్వప్న, కంభంపాటి సరస్వతి అయినటువంటి ఆర్యవైశ్య మహిళా మణులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. కైట్ ఫెస్టివల్ కి వచ్చినటువంటి చిన్నపిల్లలకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నరసయ్య,ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తంగళ్ళపల్లి శ్యాం కిషోర్, మహిళా అధ్యక్షురాలు ముక్క మాధవి ఆర్యవైశ్య సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## జమ్మికుంట ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో
# గణతంత్ర దినోత్సవ వేడుకలు



జమ్మికుంట, జనవరి 26( మన వార్త ):జమ్మికుంట ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ అధ్యక్షులు కే. ఆర్. వి నర్సయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనాడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర భారతదేశం ఎంతోమంది అమరుల త్యాగాల ఫలితం అని గుర్తు చేశారు. నేటి సమాజం మాత్ముల అడుగుజాడల్లో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు కే .ఆర్ .వి నర్సయ్య , మండల ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు ఎలిమిల్ల రాజేంద్ర ప్రసాద్,కార్యదర్శి బాదం సురేష్ బాబు,కోశాధికారి భూపతి సంపత్ కుమార్, కార్యదర్శి వ్యాంసాని రమేష్,కోశాధికారి గందె ప్రవీణ్ కుమార్, ఆర్యవైశ్య మహాసభ మహిళ అధ్యక్షురాలు ముక్క మాధవి, కార్యదర్శి పుల్లూరి పావని, కోశాధికారి అయితు శ్రీదేవి మరియు సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా పేపర్ బాయ్స్ ని
## సన్మానించిన వీకేఎస్పి జమ్మికుంట వాసవి క్లబ్




**జమ్మికుంట, జనవరి26 (మనవార్త )**జమ్మికుంట వికేఎస్పి జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇద్దరు పేపర్ బాయ్స్ అజయ్, విజేందర్, లను శాలువాలతో సత్కరించి లంచ్ బాక్సులు బహుకరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అయిత శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుండా రాజేంద్రప్రసాద్, కోశాధికారి చందా సంతోష్, జెడ్ సి సుద్దాల శ్రీనివాస్, ఆర్ సి అయిత రమాదేవి, స్టేట్ ఆర్గనైజర్ తంగళ్ళపల్లి రాజ భాస్కర్, వాసవియన్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు-మోతె రాజిరెడ్డి...



**వేములవాడ జనవరి 26( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ ప్రతీ ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రూపొందించుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ వేములవాడ నియోజకవర్గ అడాక్ కమిటీ సభ్యులు టి,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు మోతె రాజిరెడ్డి.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వేములవాడ జనవరి 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణంలోని సాయి నగర్, ఉప్పుగడ్డ వీధిలోగల కేరళ మోడల్ స్కూల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీ మనోజ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను అలాగే మనం పొందుతున్న హక్కులను వివరించే సందర్భంగా నిర్వహించే గణతంత్ర వేడుకలను అందరు ఎంతో ఘనంగా నిర్వహించుకోవాలని అతిపెద్ద రాజ్యాంగ మన భారత రాజ్యాంగం ప్రసిద్ధి చెందిందని సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు.

## తెలంగాణ పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన సుజాతనగర్ ఎమ్మార్వో శిరీష



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 26 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో 2025 తెలంగాణ పత్రిక నూతన క్యాలెండర్ ను ఎమ్మార్వో గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారెదిగా మీడియా ఉండాలని. ఆమె సూచించారు. అవినీతికి అక్రమాలకు ఎండ గట్టే విధంగా మీడియా ముందుంటుందని. ప్రజాస్వామ్యాన్ని అమలుపరిచే విధంగా మీడియా నాలుగో స్తంభంగా ఉంటుందని పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు మీడియా జిల్లా అధ్యక్షులు. కు రుమెల్ల శంకర్. రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ కొప్పుల రమేష్. మరియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ . జిల్లా ఉపాధ్యక్షులు. కత్తి బాలకృష్ణ. తాసిల్దార్ శిరీష . ఆర్ఐ బాబు. మరియు నాగరాజు. కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్




**-అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు...**

**-హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...**

**-ఉత్తమ ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంస పత్రాల అందజేత...**

**రాజన్న సిరిసిల్ల, జనవరి -26 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్యాంప్ కార్యాలయం, కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి పనులు, వివిధ పథకాల సందేశాన్ని కలెక్టర్ వివరించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అందజేసి, అభినందించారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నృత్యాలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రతిష్టాత్మక పథకాల పై సీఎం వివరణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ పై గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తాం



**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...**

**-ప్రతిష్టాత్మక నాలుగు పథకాలు అమలు...**

**-శాభాష్ పల్లి లో ప్రారంభించిన ప్రభుత్వ విప్...**

**వేములవాడ, జనవరి - 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆదే శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ అర్బన్ మండలం శభాష్ పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై లబ్దిదారులకు అందజేశారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీనీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు ఇల్లు రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఇంకా ఆయా గ్రామాల్లో పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోని వారు ఉంటే సంబంధిత కార్యాలయాల్లో అర్జీలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్, వేములవాడ ఎంపీడీవో మల్లోత్రా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వేములవాడ లో కన్నుల పండుగగా జరిగిన 76 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వేములవాడ జనవరి 26 (మన వార్త ప్రతినిధి కొమురవెల్లి సంతోష్ కుమార్)**

76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక సరస్వతీ శిశు మందిర్ వేములవాడ లో అంగరంగ వైభవంగా జరిగాయి. వేములవాడ పట్టణ పురవీధులలో పిల్లలు ఘోష్ నాదాలతో(సైనిక్ మ్యూజిక్) చేసిన శోభా యాత్ర అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పిల్లల స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణ అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల ప్రాంగణంలో అధ్యక్షులు డాక్టర్ మనోహర్ పతాకావిష్కరణ చేయగా చిన్నారుల జాతీయ గీతాలాపన, దేశభక్తి నినాదాలతో వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వేడుకల్లో పిల్లలు పాడిన పాటలు, ప్రదర్శించిన కోలాటాలు, నృత్య ప్రదర్శనలు దేశభక్తిని ఉట్టిపడేలా చేసాయి. వేడుకలకు విచ్చేసిన అతిథులు దేశం యొక్క గొప్పతనాన్ని, స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురించి, ప్రజాస్వామ్య విలువల గురించి, దేశ పౌరులు గా మన భాధ్యతల గురించి చిన్నారులకు చక్కని ఉదాహరణలతో వివరించారు. అనంతరం పిల్లలందరికీ తీపి పంపకం తో వేడుకలు ముగిసాయి. ఈ వేడుకల్లో అధ్యక్షులు డాక్టర్ మనోహర్ తో పాటు, పాఠశాల కార్యదర్శులు గర్శకుర్తి వెంకటేశ్వర్లు, మోటూరి మధు కోశాధికారి నమిలికొండ నరహరి , కమిటీ సభ్యులు కొమురవెల్లి సంతోష్ మరియు పాఠశాల హితైషులు మంచాల కైలాసం, మామిండ్ల వెంకటేషం మరియు ఆచార్యులు మాతాజీలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని ప్రధానాచార్యులు చిలుక గట్టు తెలిపారు.

## పద్మశ్రీ అవార్డుకు మందకృష్ణ మాదిగ ఎంపికైన సందర్భంగా సంబరాలు



**హనుమకొండ జిల్లా జనవరి 26(మనవార్త ప్రతినిధి):**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ కేంద్రం ప్రకటించడంతో మాదిగలు మరియు అన్ని వర్గాల ప్రజలు సంబరాలు జరుపుకుంటున్నారని ఎమ్మెస్పీ జాతీయ నేత మంద కుమార్ మాదిగ తెలిపారు నిన్న మందా కృష్ణ మాదిగ కు పద్మశ్రీ రావడం పట్ల కృష్ణ మాదిగ స్వగ్రామం హంటర్ రోడ్ న్యూ శాయంపేటలో ఆదివారం ఉదయం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ అధ్యక్షతన సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెస్పీ జాతీయ నేత మంద కుమార్ మాదిగ స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు యాదవ్ల మాట్లాడుతూ ఇది శాయంపేట ప్రజలకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు దక్కిన గౌరవంగా వారు అభివర్ణించారు. మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఎస్సీల వర్గీకరణ కోసం పోరాడుతూనే సమాజంలోని అన్ని సమస్యల నిమిత్తం మందకృష్ణ మాదిగ పోరాటం చేశారని ఆయన పోరాటం ఫలితంగానే ఎన్నో ఫలాలు సబండవర్గాలు పొందాయని తెలిపారు అందులో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా సమయంలో గుండె జబ్బు పిల్లలకు ఆపరేషన్ల కోసం పోరాటం చేస్తే ఆ ఉద్యమ ఫలితంగా ఆరోగ్యశ్రీ వచ్చిందని వికలాంగులకు 200 పింఛన్ నుండి 1000 పెన్షన్ పెంచాలని మందకృష్ణ మాదిగ ఉద్యమం చేస్తే ఈరోజు తెలంగాణ వచ్చినాక వికలాంగులకు 416ల పెన్షన్ వస్తుందని అలాగే వృద్ధులు వితంతుల కోసం పోరాటం చేస్తే వారికి పెన్షన్ నేడు వేల రూపాయలు వస్తుందని ఇలా అనేక ఉద్యమాలు చేసిన మందకృష్ణ మాదిగ ని గుర్తించి కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం మందకృష్ణ మాదిగ గారికి పద్మశ్రీ ఇవ్వడం పట్ల నరేంద్ర మోడీ కి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంద కృష్ణ మాదిగ పెద్దన్న, మంద ఇద్దయ్య మాదిగ ,ఎమ్మార్పీఎస్ మొదటి తరం నాయకులు బొట్ల బిక్షపతి మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ , ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ , శ్రమశక్తి అవార్డు గ్రహీత కుసుమ శ్యామ్ ,ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ,మందరాజు మాదిగ, ఎం ఈ ఎఫ్ కుమ్మరి జిల్లా ఇంచార్జ్ మంద చిన్నరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ మరియు కుల సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తి దారులకు క్యాన్లు అందజేత..



**ఇల్లంతకుంట జనవరిబీ 26 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండలం లోని వంతడుపుల గ్రామంలో కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పాల ఉత్పత్తి దారులకు అధ్యక్షుడు సింగిరెడ్డి మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో పాల ఉత్పత్తి దారులకు పాల క్యాన్లు అందజేశారు పాల ఉత్పత్తి పెంచుట కొరకు ప్రోత్సహిస్తూ ప్రతి పాడిరైతుకు పాలక్యాన్ ఇస్తూ సంస్థను అభివృద్ధి పరుచుటకొరకు అధ్యక్షుడు సింగిరెడ్డి మధుసూధన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తి దారులు మరియు కార్యవర్గ సభ్యులు మరియు కార్యదర్శి,టెస్టర్ ,సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బిట్ ఇ-టెక్నో స్కూల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**హసన్ పర్తి జనవరి 26(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామ శివారులో ఆదివారం ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్ ప్రిన్సిపల్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా దేశ నాయకుల ఫోటోలను పూలమాలతో అలంకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు . ఈ సందర్భంగా ఆయన భారత రాజ్యాంగం గురించి మాట్లాడుతూ మరియు విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలను పెంపొందించుకొని. ఆచరణాత్మక ప్రణాళికలతో వారి భవిష్యత్తును బంగారు బాటలు నడిపిస్తూ పాఠశాల పేరు, అలాగే తెలంగాణ రాష్ట్రం నలదిక్కుల వ్యాపించేలా చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉపన్యాసాలతో, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పిరమిడ్స్, పాటలు, డ్యాన్సులు, స్కిట్ నాటకాల లలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీమతి చిట్టి రెడ్డి హారిక రెడ్డి ,అకాడమిక్ ఇన్చార్జి వాసుదేవరెడ్డి, మధుకర్, కళ్యాణి, సారంగపాణి, వహీదా బేగం , జావిద్ ఖాన్, షర్మిల, వెంకటేష్, రంజిత్, వినయ్ కుమార్, ఇంద్రాణి, రాజ్ కుమార్, రూపా దేవి, శ్రీకాంత్ , కృష్ణవేణి,శ్వేతా రెడ్డి, ప్రశాంత్ ,శ్వేత, ప్రవళిక, నవీన్, సాయి కళ్యాణ్, రజిత,రాధికహా విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నీళ్ల వదులుటకు కాలువను పరిశీలించిన ఏఎంసీ చైర్మన్..



**ఇల్లంతకుంట జనవరిబీ 26 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండలంలోని అనంతగిరి అన్నపూర్ణ రిజర్వాయర్ నుండి వల్లంపట్ల బతుకమ్మ చెరువులోకి నీళ్ల వదలడం కోసం మానకొండూర్ శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఆదివారం కాలువ పరిస్థితిని పరిశీలించి సీల్ట్ పిచ్చి మొక్కలు తొలగించడానికి ఏఎంసీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య-మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూంపెల్లి రాఘవ రెడ్డి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏఎంసి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, డైరెక్టర్ లు మచ్చ రాజేశం,ఐరెడ్డి సురేందర్ రెడ్డి,తాట్ల వీరేశం,కొమ్ముల నర్సింగం,కాంగ్రెస్ నాయకులు ఎలుక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారాన్ని చేపట్టడమే లక్ష్యంగా బీసీ సాధికారత పనిచేస్తుంది కొండ దేవయ్య



**-నేడు సిరిసిల్ల, వేములవాడ నూతన కమిటీలను ప్రకటించిన ఉమ్మడి జిల్లా కన్వీనర్ పొలాస నరేందర్....**

**వేములవాడ జనవరి 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**బీసీ కులాలను ఐక్యం చేసి రాజ్యాధికారాన్ని చేపట్టడమే లక్ష్యంగా ఉత్తర తెలంగాణ బీసీ సాధికారత సంఘం పనిచేస్తుందని రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలోని కార్యాలయంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ పొలాస నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని అనంతరం కమిటీలను ఏర్పాటు చేశారు. బీసీ సాధికారిక సంఘం వేములవాడ, సిరిసిల్ల నూతన కమిటీలతో పాటు మహిళ కమిటీలను ఏర్పాటు చేసి వారికి నియామక పత్రాలను అందజేశారు. బీసీ సాధికారత సంఘంలో ఉన్నటువంటి 136 కులాలను ఏకం చేసి రాబోయేటటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటాలని కొండ దేవయ్య పిలుపునిచ్చారు. అనంతరం ఉమ్మడి జిల్లా కన్వీనర్ పొలాస నరేందర్ మాట్లాడుతూ కండువాలు కప్పుకున్నంత మాత్రాన నాయకులు కాలేరని, నూతనంగా నియామక పత్రాలు అందుకున్న వారు బీసీ సాధికారత కోసం అహర్నిశలు కృషి చేసినప్పుడే ప్రజల మన్ననలు పొందుతారని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సాధికారత సంఘం నేతలు, నూతన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాడు వైయస్సార్ నేడు రేవంత్ హయాంలో సంక్షేమ పథకాలు




**–మాజీ జెడ్పీటీసి:బత్తిని శ్రీనివాస్ గౌడ్...**

**శంకరపట్నం:జనవరి26(మనవార్త ప్రతినిది నేరెళ్ల సంతోష్)**

నాడు దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ పాలనలో సంక్షేమ పథకాలు అమలు అయితే, ఇప్పుడు పేదలకు సీఎం రేవంత్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని శంకరపట్నం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శంకరపట్నం మండలం ఇప్పలపల్లి గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మాజీ జెడ్పీటీసి మాట్లాడుతూ.. నాడు వైయస్సార్ పాలనలో గ్రామసభలు నిర్వహించి ఇందిరమ్మ ఇండ్లు,రైతు రుణమాఫీ అమలు చేశారని గుర్తు చేశారు.10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు,ఇండ్లు మంజూరు చేయకుండా కాలయాపన చేసిందనీ విమర్శించారు.పదేళ్లకాలంగా రేషన్ కార్డులు,ఇండ్ల కోసం ఎదురుచూసిన ప్రజలు కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత బస్సు ప్రయాణం,500కే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రెండు లక్షల రైతు రుణమాఫీ,చేసి ఆరుగ్యారంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు.పది ఏళ్లుగా ఎదురుచూసిన ఇండ్లు,రేషన్ కార్డుల కోసం ప్రజా ప్రభుత్వంలో 26 జనవరి నాడు అంకురార్పణం పడిందని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాళ్లు,రప్పలు,ఫంక్షన్ హాళ్ళు, పెట్రోల్ బంకులకు,రోడ్డులకు రైతుబంధు ఇచ్చారని ఆరోపించారు.సాగుకు యోగ్యమైన భూములకే ప్రజా ప్రభుత్వంలో రైతు భరోసా ఇస్తున్నామని తెలిపారు. గ్రామసభలు నిర్వహించి ప్రజల సమక్షంలోనే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,లబ్ధిదారులను ఎంపిక చేసి అధికారులు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన శుభదినం అన్నారు.ఎస్సీ,ఎస్టీ, ఆదివాసి,మైనార్టీ,బిసి,పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రజా ప్రభుత్వాన్ని ఇప్పలపల్లి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.ఈ సమావేశంలో ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు పొందిన మండల ప్రత్యేక అధికారి నాగార్జున,ఎంపీవో ప్రభాకర్ ను సన్మానించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్,తహసిల్దార్ భాస్కర్,ఏడిఏ శ్రీధర్,ఏవో వెంకటేష్,ఏఈ మల్లేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి,జిల్లా కార్యదర్శి బండారు తిరుపతి,అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి షారుక్,గ్రామ శాఖ అధ్యక్షుడు జగన్ రెడ్డి,మాజీ సర్పంచ్ సంపత్,మాజీ ఎంపీటీసీ రహీం, నాయకులు ఓదెల దేవరాజు,వెంగళ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య



**వేములవాడ జనవరి 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

నేడు భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రం ముందు ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేష్, కౌన్సిలర్లు మారం కుమార్, సిరిగిరి చందు, పొలాస నరేందర్ మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




**–ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్..**

**చందుర్తి మండలం. జనవరి 26.( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

చందుర్తి మండల కేంద్రంలో ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగాల లింగయ్య జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులను ఆత్మీయంగా పలకరించి వారికి ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగయ్య మాట్లాడుతూ, స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు ఆంగ్లేయులతో పోరాడి ప్రాణాలను అర్పించి స్వతంత్రాన్ని తీసుకువచ్చారని చెప్పుకొచ్చారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని అన్నారు . భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ని చ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు,గ్రామస్తులు, నాయకులు, కుల సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జహీరాబాద్, జనవరి 26 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గ ప్రాంతంలో 76 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జహీరాబాద్ న్యాయస్థానం ఆవరణలో న్యాయమూర్తి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్ రావు, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీవో రాంరెడ్డి, తహశీల్దారు కార్యాలయంలో ఎంఆర్ఓ రవీందర్, పోలీస్ స్టేషన్ లో డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, పురపాలక సంఘంలో కమీషనర్, తదితర ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాల ఆవరణలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, ఆయా సంస్థలలో జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**–జెండాను ఆవిష్కరించిన అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్...**

**వేములవాడ,జనవరి 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**వేములవాడ పట్టణంలోని టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.రిపబ్లిక్ డేను పురస్కరించుకుని టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా, మహమ్మద్ రఫీ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు ఆంగ్లేయులతో కొట్లాడి ప్రాణాలను అర్పించి స్వతంత్రాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం అనంతరం డాక్టర్ బీ.ఆర్. అంబెద్కర్ సారధ్యంలో రాజ్యాంగం రూపకల్పన చేశారని తెలిపారు.రాజ్యాంగం అమలైన రోజు సందర్భంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మహనీయులు డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగం రచించి తమ హక్కుల సాధన కోసం పోరాటం చేసె ఆయుధాన్ని భారత పౌరులకు ఇచ్చారని తెలియజేశారు.1950,జనవరి 26న రాజ్యాంగం నిర్మించబడి, డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ మొట్టమొదటి రాష్ట్రపతిగా, భారతదేశం పూర్తి గణతంత్ర దేశం అయ్యిందని వివరించారు. అప్పటి నుంచి భారతదేశం పూర్తిగా ప్రజాతంత్ర ప్రభుత్వంగా రూపు దిద్దుకుందన్నారు.గణతంత్ర రాజ్యం అంటే ప్రజలే ప్రభుత్వము, ప్రభుత్వమే ప్రజలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు పాశం భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, ప్రధాన కార్యదర్శి జితేందర్, కార్యవర్గ సభ్యులు పరుశురాం, జిల్లా రమేష్, రియాజ్ ,చింతలతన దేవరాజ్, షబ్బీర్, శ్రీరామోజు వేణు, వేణు,శ్రీకాంత్,ఆసీమ్,గంగధర్,నయీమ్, పంపరి నాగరాజు, డి.ప్రసాద్, ఇమ్రాన్, సోహెల్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీవో ప్రభాకర్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు




**శంకరపట్నం:జనవరి26(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం ఎంపీవో ప్రభాకర్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డును జిల్లా కలెక్టర్ పమేల సత్పత్తి అందించారు. శంకరపట్నం మండలంలో ఎంపీవో గా పని చేస్తున్న ప్రభాకర్ గ్రామ పంచాయతీల పాలన,అభివృద్ధి పనులు,పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టిని పెట్టి పంచాయతీ కార్యదర్శులతో పనిచేయిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ ఉద్యోగి అవార్డుకు ఎంపిక చేశారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పరేడ్ గ్రౌండ్ లో ఉద్యోగుల అవార్డుల పంపిణీలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న ఎంపీవో ప్రభాకర్ ను శంకరపట్నం మండలంలోని ఎంపీడీవో కృష్ణ ప్రసాద్,పంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు అభినందించారు.కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ శాలువాతో సన్మానించారు.

## వైభవంగా డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**జనవరి26బీ హన్మకొండ జిల్లాబీ పరకాల టౌన్‌బీ (మన వార్త ప్రతినిధి రమేష్)**

76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల కాలనీ లో ప్రముఖహొమడికొండ బ్రదర్స్ ఏర్పాటు చేసినలిభారత రత్న డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్‌లివిగ్రహాన్ని ఆవిష్కరణ చేసి అనంతరం పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి,హాజరై జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగం రాయడానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనేక ఇబ్బందులు ఎదుర్కొని దేశం కోసం అహర్నిశలు కష్టపడి రాజ్యాంగాన్ని రాయడం జరిగింది. అంబేద్కర్ అందరివాడు 1950 జనవరి 26 నాడు భారతదేశ రాజ్యాంగ వ్యవస్థను అమల్లోకి తీసుకొని రాజకీయ సమానత్వం సామాజిక ఆర్థిక జీవన దేశం సార్వభౌమ ప్రజాస్వామిక దేశంగా మరియు గణతంత్ర రాజ్యాంగ ప్రకటించుకుంది అంబేద్కర్ వ్యక్తిగతం అంటరానితనం నిర్మూలన, పేదరిక నిర్మూలన, ఓటు హక్కును కల్పించడం, మన దేశానికి ఒక గొప్ప గణతంత్ర రాజ్యాంగాన్ని అందించిన మహా గొప్ప నేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,భవాని కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగురి రాజేశ్వర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు ఒంటేరు శ్రావణ్ కుమార్,నడికుడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్,ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, నాయకులు డాక్టర్. మడికొండ శ్రీను, బొల్లె బిక్షపతి, పాడి ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ,హొ పోరండ్ల సంతోష్, బండి సదానందం గౌడ్, ఒంటేరుహొ సారయ్య, పబ్బ శ్రీనివాస్, మంద నాగరాజు, బుర్ర రాజమౌళి, పసుల విజయ, రుద్రమదేవి, భోగం కమల, చంద్రమౌళి ,చందుపట్ల రాఘవరెడ్డి, వసంత, దాట్ల కోమల, పరకాలహొ కాంగ్రెస్ పార్టీ నాయకులు, డైరెక్టర్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు అనుబంధ సంఘాల నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర సూర్యునికి కన్నీటి నివాళులర్పించిన తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం



**–జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్ల 26 (మన వార్త ప్రతినిధి)**

ఆదివారం కా సాని ఐలయ్య సంతాప సభలో పాల్గొని మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే నాయకులలో కొద్దిమందికే స్థానం లభిస్తుందని అందులో కాసాని ఒకరని అన్నారు ఆయన మరణం ఈ ప్రాంత ప్రజలకే కాదు పార్టీకి తీరని లోటని అన్నారు 50 సంవత్సరాలలో అనేక ఉద్యమాలు చేశారని ఈ కాలంలో నేటి యువతకి ఆదర్శప్రాయుడని అన్నారు బతికున్నప్పుడు త్యాగం చేసిన చనిపోయిన కూడా తన పార్థివ దేహం ఏదో ఒక విధంగా ఉపయోగపడాలని మెడికల్ కళాశాలకు ఇవ్వటం కూడా అతి పెద్ద త్యాగమని అన్నారు ఇటువంటి నాయకులు నేటి సమాజానికి చాలా అవసరం అని నేటి రాజకీయ నాయకులు ఈయనను చూసి స్ఫూర్తి పొందాలని అన్నారు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ నేటి తరం నాయకులు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని ఇళ్ల స్థలం పోడు భూములపోరాటాలలో ఎనిమిది వేల ఎకరాలు భూమిని పేదలకు పంచారని అన్నారు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సాయిబాబా మాట్లాడుతూ నేటి తరంలో ఇలాంటి నాయకులు అరుదుగా కనిపిస్తారని తన కోసం కాకుండా జీవితాంతం జనాల కోసం బతికిన ఒకే ఒక వ్యక్తి కాసాని అని అన్నారు అనేక సమస్యలపై గుండె ధైర్యంతో పోరాడారని తన మరణం కూడా జనాల కోసం పనిచేసే విధంగా ఉండాలని పరితపించిన వ్యక్తి ఆయనని అన్నారు గొప్ప విప్లవకారుడని తన వ్యక్తిగత కుటుంబం కోసం ఏనాడు పనిచేయలేదని చుట్టూ ఉన్న ప్రజల కోసమే పనిచేశాడని అన్నారు నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజా పోరాటాలు నిర్వహించాడని అన్నారు సిపిఐ జిల్లా కార్యదర్శి షబ్బీర్ పాషా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పీడిత ప్రజల కొరకు ఎల్లప్పుడు జనం దగ్గరే ఉంటూ వ్యవసాయ కార్మికులు కూలి రేట్ల కోసం పోరాటాలు చేశారని అన్నారు ఈ సంతాప సభలో మాజీ టిఆర్ఎస్ ఎమ్మెల్యే రేగా కాంతారావు వనమా రాఘవ కాంగ్రెస్ నాయకులుకోనేరు చిన్ని కంచర్ల చంద్రశేఖర్ టీపీసీసీ సభ్యులునాగ సీతారాములు జేబీ శౌరి సొసైటీ డైరెక్టర్ మండే వీర హనుమంతరావు అన్నవరపు కనకయ్య అన్నవరపు సత్యనారాయణ ఏజే రమేష్ వీర్ల రమేష్ తాళ్లూరి వెంకటేశ్వర్లు టీజేఎంయు జిల్లా అధ్యక్షులు కురుమల శంకర్ కొప్పుల రమేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ జిల్లా ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ జిల్లా నాయకులు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**లక్షెటిపేట ( మన వార్త రిపోర్టర్ మధు చారి)**లక్షెట్టిపేట లో మన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన వేల 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థులు రాస్తారోకో నిర్వహించారు లక్షెట్టిపేట్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ మండల అధ్యక్షుడు బొప్పు శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సురేష్, ఉపాధ్యక్షులు మల్లేష్, అనిల్ ,సభ్యులు మధుచారి, శ్రీనివాస్ ,వెంకటేష్ ,అంకతి వెంకటేష్ ,కమలాకర్ ,పెట్టం భీమేష్ ,మొగిలి ,విజయ్ కుమార్, రాజేందర్, శ్రీనివాస్ , శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సామాగ్రి అందించిన అడ్వంటా సీడ్ కంపెనీ



**శంకరపట్నం:జనవరి26(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం అర్కండ్ల ప్రాథమిక పాఠశాలలో అడ్వంటా సీడ్ కంపెనీ ప్రతినిధులు,సీడ్ కో ఆర్డినేటర్ గట్టు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం పాఠశాల విద్యార్థులకు టేబుల్స్,కుర్చీలు,బీరువా, బుక్కులు,పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రీజినల్ మేనేజర్ బొడిగె నాగరాజు మాట్లాడుతూ.. చదువుతున్న విద్యార్థులకు పాఠశాల సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భూపతి,గ్రామ ప్రత్యేక అధికారి మల్లేశం,పంచాయతీ కార్యదర్శి రాజు,మాజీ సర్పంచ్ అనిత-శ్రీనివాస్ కంపెనీ ప్రతినిధులు అంజి బాబు,సుమన్,చరణ్,అఖిల్ సతీష్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 26 ( మన వార్తా ప్రతినిధి )**

కొత్తగూడెం ( ) మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, ఆళ్ల మురళి, తూము చౌదరి, పెదబాబు, తదితరులు మాట్లాడుతు నియోజకవర్గ ప్రజలందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మనం ఇప్పటికీ అమలు చేస్తున్నాము అంటే ఆయన ఎంతో శ్రమించి పటిష్టంగా ప్రణాళికా బద్ధంగా రూపొందించారని కొనియాడారు. ఎన్నో పోరాటాలు, ఎంతో మంది త్యాగమూర్తుల వీరోచిత పోరాట పటిమతో బ్రిటిష్ పాలన నుండి భారతదేశానికి విముక్తి లభించిందని ఆ స్వతంత్ర పోరాటంలో పోరాడిన మహానుభావులను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. రాజ్యాంగంపై అందరికీ అవగాహన కల్పించి, మన కర్తవ్యాన్ని నిర్వహించినప్పుడే మన దేశాన్ని ప్రపంచంలో మేటి దేశంగా తీర్చిదిద్దగలమని, ఇందిరమ్మ రాజ్యంలో పేదరికం, నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి ఇందిరమ్మ రాజ్యం అవిశ్రాంతంగా కృషి చేస్తుందని, నేటి నుండి అమలు కానున్న 4 సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చూడన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, కౌన్సిలర్ రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాసరెడ్డి, తలుగు అనిల్, జయంతి మసూద్, మైనారిటీ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, నాయకులు బాలిశెట్టి సుందర్ రాజ్, మసూద్, రావి రాంబాబు, పూనెం శ్రీనివాస్, బాల పాసి, యూత్ కాంగ్రెస్ కొత్తగూడెం నియోజకవర్గం ప్రెసిడెంట్ పాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా జనరల్ సక్రెటరీలు గులాం మతిన్, కుంచం వెంకటేష్, పల్లి ప్రణయ్, తాటి పవన్, కసనబోయిన రామూర్తి, (రాము) కొత్తగూడెం టౌన్ ప్రేసిడెంట్ మద్దెల జయ సూర్య, టౌన్ వైస్ ప్రెసిడెంట్ అల్లెపు రాజు, సాయి ప్రకాష్, నర్సింగ్ పాసి, సుజాతనగర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, పాల్గొన్నారు.

## కేరళ మోడల్ స్కూల్లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఇల్లంతకుంట జనవరి: 26 మన (వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామంలో కేరళ మోడల్ స్కూల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీరాముల శ్రీధర్ జాతీయ జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయని రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను అలాగే మనం పొందుతున్న హక్కులను వివరించే సందర్భంగా నిర్వహించే గణతంత్ర వేడుకలను అందరు ఎంతో ఘనంగా నిర్వహించుకోవాలని అతిపెద్ద రాజ్యాంగ మన భారత రాజ్యాంగం ప్రసిద్ధి చెందిందని సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు.అలాగే విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి అందులో ముందు స్థానంలో ఉ న్నవారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**-ఎస్పీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్..**

76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.జిల్లా ప్రజలు,పోలీసు అధికారులు మరియు సిబ్బందికి 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోధుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేసారు.మన వంతు భాధ్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని,పోలీసు అధికారులు సిబ్బంది తమ విధులను భాధ్యతాయుతంగా నిర్వహించి పోలీస్ వ్యవస్థకు మంచి పేరు,ప్రతిష్టలు తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు,శ్రీనివాస్,జిల్లా కార్యాలయ ఏఓ మంజ్యా నాయక్ మరియు ఆర్ఐలు,సీఐలు,ఎస్సైలు, జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ మరియు ఓఎస్టి కార్యాలయం నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 26 ( మన వార్తా ప్రతినిధి )**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హేమచంద్రపురం నందుగల జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు మరియు ఓఎస్డి కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారులు మరియు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు సమర్థవంతంగా కృషి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 26 ( మన వార్త ప్రతినిధి )**

నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల కవాతులో పాల్గొని, గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రగతి పై వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ ఇంటి వేణుగోపాల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ప్రశంసా పత్రాలు అందించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నృత్యాలు అహుతలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కూడా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.

## 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఎగరవేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 26 ( మన వార్తా ప్రతినిధి )**

76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పాటిల్ వసంత్ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ గొల్లపూడి భానుమతి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ బత్తుల రామారావు, మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.సుచరిత, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి,ఏపీపీలు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ ఆర్ రవిచంద్ర,కార్యవర్గ సభ్యులు ఎండి సాదిక్ పాషా,దూదిపాల రవికుమార్,ఎస్.ప్రవీణ్ కుమార్,ఎన్. ప్రతిభ, సీనియర్ జూనియర్ న్యాయవాదులు, జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అధ్యక్షుడు రామ్ శెట్టి రమేష్, డి. రవికుమార్, లగడపాటి సురేష్, మీనా కుమారి ప్రమీల యాద రమణ, న్యాయవాది గుమస్తార సంఘం అధ్యక్షుడు, సభ్యులు,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 26 ( మన వార్త ప్రతినిధి )**

ఈరోజు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కిన్నెర స్టీల్ ఏరియా వెంకటేశ్వర కాలనిలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు అజిమిరా సురేష్ నాయక్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, జే బీ. శౌరి, బిక్కసని నాగేశ్వర్ రావు, మోతుకురి ధర్మారావు, అల్లాడి నరసింహారావు, మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు ఎండి, గౌస్ మొయినుద్దీన్, ఎం ఏ రజాక్, కాసుల వెంకట్, మద శ్రీరాములు, తంగేళ్ళ లష్మణ్, గడ్డం రాజశేఖర్,మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ షేక్,నయీమ్,ఏ ఎస్ జె ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ కరీమ్, యాకుబ్ ఖాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 26( మన వార్తా ప్రతినిధి )**

ఈరోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా బస్టాండ్ సెంటర్ లో గల జగదాంబా సూపర్ మార్కెట్ పైన ఉన్నటువంటీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, జే బీ. శౌరి, బిక్కసని నాగేశ్వర్ రావు, మోతుకురి ధర్మారావు, అల్లాడి నరసింహారావు, మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు ఎండి, గౌస్ మొయినుద్దీన్, ఏం ఏ రజాక్, కాసుల వెంకట్, మద శ్రీరాములు, తంగేళ్ళ లష్మణ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు అజిమిరా సురేష్ నాయక్, గడ్డం రాజశేఖర్,మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ షేక్,నయీమ్,ఏ ఎస్ జె ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ కరీమ్, ఎండి యాకుబ్ ఖాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**-స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు..**

**ఇల్లంతకుంట జనవరి: 26 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు మువ్వన్నెల జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు.స్వతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరింకతం కావాలని పిలుపునిచ్చారు భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. అనంతరం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు,యువజన సంఘాల సభ్యులు,ఆయా సంఘాల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు



**–జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్....**

**వేములవాడ జనవరి 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాత నవీన్ ఆధ్వర్యంలో పట్టణంలోని నంది చౌరస్తా వద్ద భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం న్యాత నవీన్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ సంవిధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టిందని గుర్తుచేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలు, దేశాన్ని సమున్నత స్థాయిలో నిలిపిన మహనీయులు అందరినీ స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ తెలంగాణ పునర్నిర్మాణంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లాంగ్ టైం సర్వీస్ బెస్ట్ అవార్డు అందుకున్న కొడిమ్యాల వాసి



**కొడిమ్యాల జనవరి 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

కొడిమ్యాల మండలానికి చెందిన బైరి రవి సింగపూర్ లో ఓ కంపెనీ లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఉపాధి నిమిత్తం సింగపూర్ లో గత 25 సంవత్సరాల నుండి పనిచేస్తున్నాడు. మొదటిసారిగా బైరి రవి 2015లో లాంగ్ టైం సర్వీస్ బెస్ట్ అవార్డు అందుకున్నాడు. ఇప్పుడు రెండవసారి అదే అవార్డు అందు కోవడం పట్ల పలువురు తెలుగు సంఘం నాయకులు రవిని అభినందించారు.

## కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వేములవాడ జనవరి 26 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**వేములవాడ కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ వేడుకలలో భాగంగా చిన్నారులు దేశం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధులను, మన దేశం కోసం కృషి చేసిన నాయకులను గుర్తుచేసుకొని స్వతంత్ర సమరయోధుల వేషధారణ వేసి అందర్నీ అలరించారు అలాగే చిన్నారులు గణతంత్ర దినోత్సవం యొక్కప్రాముఖ్యతగురించిఉపన్యాసాలు ఇచ్చారు దేశభక్తి గీతాలు పాడుతూ దేశభక్తి పాటలపై నృత్యాలు చేశారు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బాగా నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కర స్పాండెంట్ నరాల దేవేందర్, డైరెక్టర్ ఫసి, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా బహుమతులు అందజేశారు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ యాజమాన్యం తెలియజేశారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా జడ్జి బి ప్రతిమ



**కరీంనగర్ జనవరి 26 (మన వార్త ప్రతినిధి బిక్కు మల్ల రామ్ సాయి)**76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ జాతీయ జెండాను ఆవిష్కరించారు . ఆదివారం జిల్లా కోర్టు ఆవరణలో పోలీస్ కవాతులు స్వీకరిరించిన జిల్లా జడ్జి, మహాత్మా గాంధీ, డా. ఆర్ అంబేద్కర్ ల ఫోటోలకు పూల మాల వేసి అనంతరం జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పీవీ రాజ్ కుమార్, బేతి మహేందర్ రెడ్డి , జిల్లా అదనపు న్యాయమూర్తులు, మెజిస్ట్రేట్లు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్ రావు, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన న్యాయవాదులకు జిల్లా జడ్జి, అదనపు జిల్లా జడ్జిల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గురూజీ డాక్టర్ దేవదాస్ స్వామి



**వేములవాడ జనవరి 26 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**ఆదివారం రోజున భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలో సాయిబాబా ఆలయ గురూజీ డాక్టర్ దేవదాస్ స్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్కూల్ పిల్లలకు గేమ్స్ ఆడించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరి, రాములు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గజ్వేల్ జనవరి 26, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 76 వ గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గజ్వేల్ సిఐ సైదా జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసిజాతీయగీతాలాపన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి గణతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. తర్వాత 1950 జనవరి 26న దేశంలో రాజ్యాంగం అమలైంది దీని ప్రకారం భారత్ ప్రజాస్వామ్య, సర్వసత్తాక, గణతంత్ర దేశంగా ఆవిర్భవించింది అందుకే, ప్రతి ఏటా జనవరి 26 న గణతంత్ర దినోత్సవం జరుపుంటాము అని అన్నారు. ప్రతి ఒక్కరు తమ విధులను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తూ దేశ ప్రగతికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీఐ ముత్యం రాజు, ఎస్సై శంకర్, ఏఎస్ఐ పండరి, మరి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం రోజు గొప్ప మనసు చాటుకున్న బైరదేవ్ యాదవ్



**–ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న గిరిజన బాలిక వైద్యానికి 30 వేల ఆర్థిక సహాయం అందజేత...**

**వేములవాడ జనవరి 26 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

భారత గణతంత్ర దినోత్సవం రోజు కాంగ్రెస్ పార్టీ యువ నేత, సామాజిక సేవకులు, చింతకుంట గ్రామానికి చెందిన ఎన్నారై బైరదేవ్ యాదవ్ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న ఓ చిన్నారి వైద్యానికి తన వంతు ఆర్థిక సహాయంగా 30 వేల రూపాయలను అందించి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కథలాపూర్ మండలం రాజారామ్ తండా కు చెందిన లకావత్ లింబాద్రి పద్మ దంపతుల కుమార్తె నిత్యశ్రీ (5) అనే చిన్నారి తల సేమియా తో పాటు క్యాన్సర్ లక్షణాలతో పోరాడుతూ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంది. చెన్నైలోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో చిన్నారి వైద్యానికి 10 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నారి తల్లిదండ్రులు ఇప్పటికే ఉన్నటువంటి ఆస్తులు అమ్మి పది లక్షల వరకు ఖర్చు చేశామని వాపోతున్నారు. ఇంకా ఆపరేషన్ కు అంత డబ్బు ఖర్చు పెట్టే స్తోమత లేక దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. దీంతో విషయం తెలుసుకున్న బైరదేవ్ యాదవ్ చిన్నారికి ఆపరేషన్ విజయవంతంగా జరిగి క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ 30 వేల రూపాయలను బాధిత కుటుంబానికి అందించారు. ఇప్పటికే ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలతో ప్రజల మనసును గెలుచుకున్న బైరదేవ్ యాదవ్ మరోసారి గణతంత్ర దినోత్సవం రోజు గొప్ప పనిని చేపట్టడంతో భైరదేవ్ యాదవ్ కు చిన్నారి తల్లిదండ్రులతో పాటు గిరిజన సోదర సోదరీమణులు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వారు ఆకాంక్షించారు. ఇంకా ఎవరైనా ఆర్థిక సహాయం పంపించేవారు ఫోన్ పే నెంబర్: 6281917493 లకావత్ లింబాద్రి (చిన్నారి తండ్రి) నెంబర్కు పంపించాలని కుటుంబ సభ్యులు ప్రార్థించారు.

## సెయింట్ జాన్స్ స్కూల్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు



**వేములవాడ జనవరి 26. ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ లో ని సెయింట్ జాన్స్ స్కూల్ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూప ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు పాల్గొన్నారు. ఈసందర్భంగా పర్శరాములు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి 1950 జనవరి 26 వచ్చిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నమని తెలిపారు. రాజ్యాంగం రూపొందించడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి ఎంతో ఉంది అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా దేశానికి ఎన లేని సేవలు చేయాలనీ పిల్లల్ని కొనియాడారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూప, బీసీ సంక్షేమ సంఘం వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి అరుణ్ తేజ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములవాడ హమాలీ వర్కర్స్ అండ్ లేబర్స్ యునియన్ కార్యాలయం ఎదుట జాతీయ పతాకావిష్కరణ




**–పొలాస నరేందర్ గౌరవ అధ్యక్షులు హమాలీ యూనియన్..**

**వేములవాడ జనవరి 26 (మన వార్త ప్రతినిధిదెబ్బట్టి ప్రవీణ్ )**

ఆదివారం రోజున గణతంత్ర దినోత్సవం శుభ సందర్భంగా వేములవాడ పట్టణము లోని మొదటి బైపాస్ రోడ్డు లో గల హమాలీ వర్కర్స్ అండ్ లెబర్స్ యూనియన్ కార్యాలయం ఎదుట సంఘ గౌరవ అధ్యక్షులు పొలాస నరేందర్ జాతీయ పతాకావిష్కరణ గావించారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం జరిగిన సమావేశంలో,ఇటీవల బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా,రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులుగా నియామకం కాబడిన శుభ సందర్భంగా హమాలీ వర్కర్స్ అండ్ లేబర్స్ యూనియన్ పక్షాణ సన్మానించారు. బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కొరకు కృషి చేస్తారని,వారికి అండగా ఉంటానని,వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నరేందర్ అన్నారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా ఈ రోజు గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని,ఇట్టి గణతంత్ర దినోత్సవం భారత దేశంలో అన్ని కులాలవారు,అన్ని మతాలవారు,అన్ని వర్గాలవారు ఆనందంగా జరుపుకుంటారని ఈ రోజు భారతీయులకు పండుగ దినం,పర్వదినం,శుభ దినం అని నరేందర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గజ్జెల శేఖర్ అమాలీ సంఘం అధ్యక్షులు మరియు హమాలీ సంఘం ప్రధాన కార్యదర్శి తో పాటుగా పలువురు హమాలీ సోదర కార్మికులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవంలో ఆకట్టుకున్న శకటాల ప్రదర్శనలు



**జహీరాబాద్, జనవరి 26 (మన వార్తా):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఆయా రాష్ట్రాల సంప్రదాయ శకటాలు చూపరులను ఆకట్టుకున్నాయి. జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం ఆదర్శ విద్యాలయ ఉన్నత పాఠశాలలో 76 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వ్యవసాయ మార్కెట్ అసోసియేట్ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముందుగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఒకరికొకరు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన తెలంగాణ శకటంలో బతుకమ్మను, ఆంధ్రప్రదేశ్ శకటంలో దుర్గామాత, శ్రీకృష్ణదేవరాయలు, తిరుమల తిరుపతి, ముఖ్యమంత్రి, మహారాష్ట్ర ఛత్రపతి శివాజీ, అందంగా అలంకరించిన తదితర విద్యార్థుల వేషాధారణలు కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లి తండ్రులను, సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మావతి రావు, మేనేజ్మెంట్ అధ్యక్షులు శంకరప్ప పాటిల్, సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి ని చాటుకున్నరైతు ఎడ్లబండి ఆపి జెండా వందనం చేసిన రైతు గుడిసె నర్సయ్య



**వేములవాడ జనవరి 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి,ఇంద్రానగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో ఆదివారం 76 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అంగన్వాడీ టీచర్ గుడిసె పద్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయగీతం ఆలపిస్తున్న క్రమంలో తన ఎడ్లబండిలో వ్యవసాయ క్షేత్రం నుండి ఇంటికి వెళ్తున్న అదే గ్రామానికి చెందిన గుడిసె నర్సయ్య అనే రైతు ఎడ్లబండి ని ఆపి జాతీయపతాకానికి గౌరవ వందనం చేసి తన దేశభక్తిని చాటుకున్నాడు.

## రాజకీయంలో వీడ్కోలు పదవికే సేవకు కాదు....




**–ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి యాదగిరిగుట్ట మున్సిపాలిటీ చైర్మన్ , వైస్ చైర్మన్ , కౌన్సిలర్ల వీడ్కోలు సన్మాన సభ ఆదివారం రోజు మధ్యాహ్నం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరై మున్సిపల్ పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ రాజకీయంలో వీడ్కోలు అనేది పదవికే గాని సేవకు కాదన్నారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుండే నాయకులకు ప్రజల గుండెల్లో ఎప్పుడూ పదవి ఉన్నట్టే అన్నారు. సేవా దృక్పథం ఉన్న నాయకులకు నిరంతరం ప్రజల అభిమానం ఉన్న నాయకులకు విరమణ అనేది ఉండదని , మళ్ళీ ఎన్నికలు వచ్చే వరకు మీ మీ వార్డుల్లో బాధ్యతయుతంగా పని చేసి అభివృద్ధికి సహక రించాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు.

## విద్యార్థులను ప్రోత్సహించే దిశగా విద్యార్థులకు ఆర్థికసాయం అందజేత




**వేములవాడ జనవరి 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ దక్షిణ కాశీగా పేరు గాంచిన, ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి అధ్వర్యంలో నిర్వహిస్తున్న "శ్రీ రాజరాజేశ్వర సంస్కృత పాఠశాల"లో ఆదివారం నిర్వహించిన 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆలయ ఏ.ఈ.ఓ.శ్రవణ్ కుమార్ తండ్రి స్వర్గీయ గట్టు నరసింహ రావు జ్ఞాపకార్థం సంస్కృత భాష లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు విద్యార్థులను ప్రోత్సహించే దిశగా నగదు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సమంతిక జ్యోతిష్య వేద పాఠశాల(హైదరాబాద్) వారు, ఏ.ఈ.ఓ.శ్రవణ్ కుమార్ సౌజన్యంతో బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర సంస్కృత పాఠశాల విద్యాసంస్థ కార్యదర్శి, వేములవాడ రాజన్న ఆలయ కార్యనిర్వహణాధికారి(ఈఓ) వినోద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రత వహించి,బాగా చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని పిలుపునిచ్చి,ఏ.ఈ.ఓ.శ్రవణ్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్కృత పాఠశాల ప్రిన్సిపాల్ మల్లారెడ్డి,ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, ఏ.ఈ.ఓ.లు శ్రవణ్ కుమార్, జయకుమారి, రిటైర్డ్ ఏ.ఈ.శేఖర్,డి.ఈ.మహిపాల్ రెడ్డి,సంస్కృత పాఠశాల పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా పోలీస్ స్టేషన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.....



**-జాతీయ జెండాను ఆవిష్కరించిన సిఐ అర్జునయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మహిళా పోలీసు స్టేషన్ నందు ఆదివారం రోజు ఉదయం ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ సిఐ అర్జునయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మహిళ ఇన్స్పెక్టర్ అండాలు , ఏఎస్ఐలు బత్తిని రాములు , నుస్రత్ అలీ , హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాస చారి , చంద్రమౌళి , రమేష్ , లక్ష్మయ్య , వెంకటేశ్వర్లు , మహిళా కానిస్టేబుళ్లు సునీత , హిమంభి , రజిత , రజియా , ప్రియాంక , తిరుపతమ్మ , మరియు కానిస్టేబుళ్లు హరిక్రిష్ణ , రాజశేఖర్ , హరీష్ కుమార్ , మధు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను కలిసిన జుబేర్ పాషా



**గజ్వేల్ జనవరి 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా ములుగు మండలం బి ఆర్ ఎస్ యూత్ వింగ్ రాష్ట్ర నాయకుడు ఏజెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబేర్ భాష జన్మదినం సందర్భంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎర్రవలి వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదాలు తీసుకున్న జుబేర్ పాషా మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని నన్ను ఆత్మీయంగా పలకరించి నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారని అన్నారు.

## పార్టీ క్యాంపు కార్యాలయంలో జెండాను ఎగరవేసిన విప్ బీర్ల ఆయిలయ్య




**-పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన విప్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో , యాదగిరిగుట్ట పార్టీ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద , అలాగే మార్కెట్ కమిటీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , మార్కెట్ కమిటీ చైర్మన్ , వైస్ చైర్మన్ , డైరెక్టర్లు , ఆలేరు పట్టణ కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ భారత దేశ పౌరులందరికి సమాన హక్కులు కల్పిస్తు , ప్రతి పౌరుడు ఆత్మగౌరవంతో జీవించడం కోసం అవకాశం కల్పించిన మహా నీయుడు డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ రచించిన ప్రపంచంలో కెల్ల అతిపెద్ద భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభ సందర్భంగా భారత ప్రజలకు , తెలంగాణ ప్రజలకు ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికి 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు.

## ఘనంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గం అభినందన సభ



**గజ్వేల్ జనవరి 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణంలో ఆదివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అధ్యక్షతన మున్సిపల్ పాలకవర్గానికి అభినందన సభ కార్యక్రమం నిర్వహించి మున్సిపల్ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి సేవలు అభినందనీయమని ఐదు సంవత్సరాలు విజయవంతంగా పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి వారి పాలకవర్గానికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి,దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ, మజి ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్, మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎరోళ్ల శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, మున్సిపల్ పాలక మండలి సభ్యులు,నాయకులు పన్యాల భూపతిరెడ్డి, కొట్టాల యాదగిరి, పట్టణ అధ్యక్షుడు, మండల అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, సీనియర్ నాయకులు, వార్డ్ అధ్యక్షులు, మహిళలు, కార్యకర్తలు, ఫ్రెండ్స్ ఫర్ యు మిత్ర బృందం, రిటైర్డ్ ఎంప్లాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పదవతరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**గజ్వేల్ జనవరి 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో విద్యనభ్యసించిన 2000-01 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఇప్పలగూడెంలోని ఓ గెస్ట్ హౌస్ లో ఆదివారం అందునా గణతంత్ర దినోత్సవం నాడు ఆనందోత్సాహాల మధ్య జరిగింది. పదవ తరగతి పూర్తి చేసుకుని 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వ కలయికలా అందరూ అసూయ పడేలా జరుపుకున్నారు. ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న రోజులు, ఉల్లాసంగా ఉత్సాహంగా ఆనందంగా ఆడి పాడి అలసి సొలసిన చిన్ననాటి చిలిపి చేష్టల బాల్య జీవిత గత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ కొన్ని గంటల పాటు ఆ పాత మధుర జ్ఞాపకాల స్మృతులను గుర్తుకు తెచ్చుకుని ఆనంద డోలికల్లో తేలియాడారు. ముఖ్యంగా ఆనాటి ఉపాధ్యాయులు, వారి బోధనా శైలిని గుర్తుకు తెచ్చుకుని కృతజ్ఞతలు తెలుపుకున్నారు. పదవతరగతి వరకు చదువుకున్న అప్పటి స్నేహితులు వారు చేసిన అల్లరి పనులు, చదువుల్లో, ఆటపాటల్లో పోటీ పడి చదివిన, ఆడి పాడిన రోజులను గుర్తు చేసుకుని సంతోషంతో కేరింతలు కొట్టారు. 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థినీ విద్యార్థులు స్నేహితులు అందరూ ఒకేచోట కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తమకు నచ్చిన హావభావాలతో గ్రూపు ఫోటోలకు ఫోజులిచ్చి అందరూ కలిసి ఫోటోలు, వీడియోలు తీసుకున్నారు. అనంతరం అందరూ కలిసి ఏర్పాటు చేసుకున్న రుచికరమైన భోజనాలు చేసి కొంతసేపు అలా స్నేహితులతో కలిసి ముచ్చట్లు చెప్పుకుంటూ సేదతీరారు. ఈ కార్యక్రమంలో సభ్యులైన సీనియర్ పాత్రికేయులు, జర్నలిస్టు నాయకులు రమేష్ దాచారం, పాత్రికేయులు పొట్ట అశోక్ కుమార్, ఇప్పలగూడెం మాజీ సర్పంచ్ భర్త చాడ సుధాకర్ రెడ్డి, తాడూరి వెంకటేష్, తాడూరి దుర్గా ప్రసాద్, గొల్లపల్లి సంతోష్ కుమార్, సిలివేరి స్వామి, మంగి స్వామి, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చంద్రారెడ్డి, బంగారు రెడ్డి, పరమేశ్వర రెడ్డి, నర్సింలు, శ్రీనివాస్, బాబు, సాధుల్లా, భాస్కర్, బైండ్ల రమేష్, పూర్వ విద్యార్థినిలు సంతోషి, రజిని, రాధిక, రేఖ, స్వప్న, రేణుక, యాదమ్మ, కనకరాణి, రాజేశ్వరి, లలిత, కనకజ్యోతి, కళావతి, లావణ్య, పూలమ్మ, కనకలత, స్వరూపరాణి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు నాలుగు పథకాల ఉత్తర్వుల అందజేత....



**-ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో మొదటి విడతగా ఇందిరమ్మ ఇల్లు , రేషన్ కార్డులు , ఆత్మీయ భరోసా , రైతు భరోసా పథకాలను ప్రజాపాలన గ్రామ సభ ధ్వారా ఉత్తర్వులను ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో రైతు భరోసా 918 , ఇందిరమ్మ ఇల్లు 172 , రేషన్ కార్డులు 91, ఆత్మీయ భీమా 28 , లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విప్ బీర్ల ఆయిలయ్యను అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డిని వారి సొంత గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ట్రాక్టర్ నడుపుతూ గ్రామ పంచాయతీ వద్దకు చేరుకుని సమావేశంలో పాల్గొన్నారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ రాజకీయ అవకాశం కల్పించిన నా సొంత గ్రామంలో ఈ పథకాలను అమలు చేసుకొని చివరి లబ్ధిదారుల వరకు పథకాలను అందించే ఆవకాశం కలగడం చాలా సంతోషమన్నారు. రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇల్లు నిరంతర ప్రక్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో యాదిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం , బీర్ల ఫౌండేషన్ సభ్యులు బీర్ల శంకర్ , గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ప్రాధాన్యత ఇవ్వని ఏఎంసి




**జహీరాబాద్, జనవరి 26 (మన వార్తా):** గణతంత్ర వేడుకల్లో భాగంగా జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అయితే గాంధీ చిత్ర పటాన్ని జండా దిమ్మపై పెట్టి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటాన్ని జండా దిమ్మ కింద కుర్చీ పై పెట్టారు. ఇట్టి కార్యక్రమంలో చిత్ర పటాలను అలంకరించిన తీరును డాక్టర్ అంబేద్కర్ అభిమానులు వ్యతిరేకిస్తున్నారు. స్వయానా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్ర పటానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడాన్ని తప్పుపడుతున్నారు. పైగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించబడ్డ వ్యక్తి మాజీ మంత్రి కుమారుడు, ఎస్సి రిజర్వుడు అభ్యర్థి కావడం, అలాంటి సందర్భంలో డాక్టర్ అంబేద్కర్ చిత్ర పటాన్ని తక్కువ చేసి చూడడం మనువాద భావాలను వ్యక్త పరుస్తున్నట్లు కనపడుతుందని అంబేద్కర్ అభిమానులు ఆరోపిస్తున్నారు.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి నిరంతర ప్రక్రియ ప్రత్యేకాధికారి




**వీణవంక, జనవరి 26, (మన వార్త):** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అందుతాయని, ఇది నిరంతర ప్రక్రియ అని, మిలిన అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని మండల ప్రత్యేకాధికారి డి.కొమురయ్య పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలను ఇచ్చిన హామీ మేరకు గణతంత్ర దినోత్సవ దినోత్సవం సందర్భంగా ఆదివారం వీణవంక మండలములోని శ్రీరాములపేట గ్రామాన్ని ఎంపిక చేయగా, ఆగ్రామములో మంజూరైన పథకాల పంపిణీకి ప్రత్యేక గ్రామ సభ ద్వార రైతు భరోసా 405 మందికి, ఇందిరం ఆత్మీయ భరోసా 33 మందికి, రేషన్ కార్డులు 52మందికి, ఇందిరమ్మ ఇండ్లు 138 మందికి మంజూరు కాగా, వేదిక వద్ద మంజూరు పాత్రలను ప్రత్యేకాధికారి, ఎంపిడిఒ శ్రీధర్, తహశీల్దార్ జి.శ్రీనివాస్, విండో చైర్మెన్ మా వురపు భాస్కర్ రెడ్డి ల చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. నిరంతర ప్రక్రియ కాంగ్రెస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వం రైతులను, పేదలను ఆదుకోవాలని ప్రత్యేకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హులై ఉండి, అందని వారు దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని మాజీ పీసీసీ మెంబర్ కర్ర భగ వాన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు ఎండీ సాహెబ్ హుస్సేన్ లు అన్నారు. ముందుగా ముఖ్యమంత్రి హామీ ప్రకారం సంక్షేమ పథకాలను ప్రారంచించినందుకు కాంగ్రెస్ నేతలు హర్షిస్తు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు సునీల్, శ్రీపతి రెడ్డి, సతీష్, కుర్మిండ్ల తిరుపతి, మ్యాక వీరయ్య, మ్యాడగొని తిరుపతి, మందారపు నరేష్, కొండాల్ రెడ్డి, నారాయణతో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కనబడని అంబేద్కర్ చిత్రపటం




**సిద్దిపేట టైమ్స్ జహీరాబాద్ జనవరి 26:** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటం లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు గణతంత్ర దినోత్సవ సంబరాల్లో భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్ చిత్ర పటాన్ని పెట్టాలన్న నిబంధనను జిల్లాలో కొందరు అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. గణతంత్ర దినోత్సవానికి ఎలాంటి సంబంధం లేని, తమకు నచ్చిన ఊహా చిత్ర పటాల్ని పెట్టి గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు. వివరాల్లోకి వెళితే సంగారెడ్డి జిల్లా పరిధి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం జహీరాబాద్ పస్తాపూర్ లో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎవరేం చేస్తారులే అన్న అహంభావంతో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటం లేకుండానే, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ అభిమాన సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## స్కూల్ పిల్లలకు బ్యాగులు వాటర్ బాటిల్ పంపిణీ



**లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధుచారి)** జన్నారం మండలం రోటి గూడ గ్రామంలోని గణతంత్ర దినోత్సవ సందర్భంగా రోటి గూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో పిల్లలకు పంపిణీ చేసిన బ్యాగులను వాటర్ బాటిల్స్ ను కమిటీ అధ్యక్షులు ఉప్పు మల్లేశం ఉపాధ్యక్షులు ఉప్పు తిరుపతి విరాళంగా అందించారు వారిని కమిటీ సభ్యులు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ వ్యవస్థాపకులు సేపూరి గోపాల్, మరియు శివనూరి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు, కమిటీ సభ్యులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొని పిల్లలను అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సభ్యులు తెలియజేయడం జరిగింది.

## డిస్ట్రిక్ట్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ లో ప్రియదర్శిని కాలేజీ లెక్చరర్స్ ప్రతిభ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 26 ( మన వార్త ప్రతినిధి )** 76వ రిపబ్లిక్ డే సందర్భంగా మన సాధన గ్రౌండ్ రామవరంలో లింగమూర్తి స్పన్ పైప్స్ మరియు గోంగూర రెస్టారెంట్ వారు సంయుక్తంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ఫైనల్స్ కి చేరుకున దుష్యంత్ 11 టీం మరియు ఎమ్ సి సి 11 టీం టీమ్స్ ఇందులో విశేషం ఏమనగా మన ప్రియదర్శిని కాలేజీ లో లెక్చరర్స్ గా ఉనటువంటి ఇంగ్లీష్ ఫ్యాకల్టీ డి కొండ దుశ్యాంత్ కుమార్ ఆలాగే స్టాట్స్ ఫ్యాకల్టీ సయ్యద్ రఫీ మరియు వేణు గోపాల్ టీమ్స్ ఫైనల్స్ చేరుకోగా సయ్యద్ రఫీ విన్నీర్ గా నిల్వగా దుష్యంత్ రన్నర్స్ గా నిలిచారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన రాజభద్రయ్య



**హసన్ పర్తి జనవరి 26(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య మంత్రి శ్రీనివాస్ రెడ్డికి పూల బోకే అందించి, శాలువాతో సత్కరించారు. హసన్ పర్తి మండలంలోని పెంబర్తి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాల అమలు కొరకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, కాంగ్రెస్ పార్టీ గూర్చి రాజభద్రయ్య మంత్రి పొంగులేటితో చర్చించారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య తనకు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇప్పించుటకు సహకరించాలని మంత్రి పొంగులేటిని కోరారు.

### జాతీయ జెండాను ఆవిష్కరించిన జాతీయ బిసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు బట్ట మురళీకృష్ణ

**ములుగు జనవరి 26 మనవార్త**

76 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ములుగు జిల్లా బీసీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు బట్ట మురళీకృష్ణ. ములుగు నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహాత్మా గాంధీ నడిపించిన భారత ఘణతంత్ర పోరాట స్ఫూర్తితో శాంతియుత మార్గంలో స్వాతంత్రం సాధించుకున్నా మని తెలియజేసారు. అన్ని రంగాల్లో సబ్బండ వర్గాల అభ్యున్నతి దిశగా దేశ పాలకుల కార్యాచరణ మరింత చిత్తశుద్ధితో అమలు చేసి, ఫలితాలు సాధించడం ద్వారా పోరాట త్యాగధనులకు మనం అర్పించే ఘన నివాళి అని తెలిపారు. ఘణతంత్ర దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో మహనీయుల పోరాటాలు, మరెందరో బలిదానాల ఫలితంగా సాధించుకున్న దేశ ఘణ తంత్ర ఫలాలు చివరి గడపకూ చేరిన నాడే సంపూర్ణ సార్ధకత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా జెఏసిఅధ్యక్షులు ముంజల బిక్షపతి, జాతీయ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు, జిల్లా యూత్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, ములుగు జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి భక్కి నవీన్, మండల యూత్ మల్లంపల్లి మండల యూత్ అధ్యక్షులు జింక వేణు, జక్కి సుమన్, వావిరాల శివ సాయి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరమైన గ్రీనరీ పార్కులను అందుబాటులోకి తీసుకోవచ్చిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..



**కూకట్పల్లి జాన్ 26 (మన వార్త ప్రతినిధి)** కూకట్పల్లి హౌసింగ్ బోర్డు ఫేజ్ వాసుల కోసం ఆహ్లాదకరమైన గ్రీనరీ పార్క్ ఆట స్థలాలు అందుబాటులోకి తీసుకువచ్చిన కూకట్ పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫేజ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జాన్ మోజెస్ ఆధ్వర్యంలో స్థానిక యూత్ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కె పి హెచ్ బీ కాలనీలోనే ఫేజ్ అతిపెద్ద వెంచర్లని వాటికి అందమైన పార్క్ ఆట స్థలాలను అభివృద్ధి చేసిన ఘనత ఏమ్మెల్యే కృష్ణారావు దక్కుతుందన్నారు. హౌసింగ్ బోర్డు అధికారులు గ్రీన్ బెల్ట్ కింద చూపిన సుమారు రెండున్నర ఎకరాల స్థలాన్ని తరువాత కాలంలో విక్రయించేందుకు యత్నించగా స్థానికంగా ఉన్న సంక్షేమ సంఘం పెద్దలు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోర్టును ఆశ్రయించి భూములను అమ్మకుండా అడ్డుకున్నారని వారికి కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. అయితే 2018 లో మంత్రి కేటీఆర్ చేతులమీదుగా హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోనే పార్కును నిర్మించేవిధంగా మాధవరం కృష్ణారావు చర్యలు తీసుకోవడం అప్పటి హౌసింగ్ బోర్డు వీసీ చిత్రా రామచంద్రన్ ను ఒప్పించి రెండున్నర కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించడం పార్కు పనులను చేపట్టేలా ఎంఎల్ఏ చేసిన కృషికి నేడు ఫలితం దక్కిందన్నారు. 2021 వ సంవత్సరంలో పార్కుతో పాటుగా స్థానిక యువత మహిళలకు అనువుగా ఆటస్థలాలు, వేరు వేరుగా రెండు ఓపెన్ జిమ్ లను షటిల్ కోర్టు వాకింగ్ ట్రాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేయమని ఫేజ్ యూత్ అసోసియేషన్ వారము ఆర్కిటిక్ రాజీవ్ చేజెర్ల తో పార్క్ ప్లాను చేయించి ఇచ్చాము. దానికి స్పందించిన ఎమ్మెల్యే మరో మూడు కోట్ల రూపాయల ఎంఎల్ ఏ నిధులను మంజూరు చేసి పనులను పూర్తి చేయించిన ఘనత మాధవరం కృష్ణారావు దక్కుతుందని యూత్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టడం. సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజల మన్ననలను ఎంఎల్ఏ నిరంతరం పొందుతున్నారని హర్షం వ్యక్తంచేశారు. ఈ రోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక బాలాజీనగర్ కార్పొరేటర్ శ్రీమతి పగుడాల శిరీష బాబూరావు చేతుల మీదుగా ప్రజలకు అందుబాటులోకి రావడం హర్షణీయం అని యూత్ సభ్యులు తెలిపారు.

## కూడా చైర్మన్ ను కలిసిన ఎస్ ఎఫ్ ఐ నాయకులు



**జనవరి26బీ హన్మకొండ జిల్లాబీ పరకాల టౌన్బీ(మన వార్త ప్రతినిధి రమేష్)** ఈరోజు పరకాల లో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డిని హన్మకొండ జిల్లా ఎస్ ఎఫ్ ఐ ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, పరకాల పట్టణ అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్ పరకాల పట్టణంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## లబ్ధిదారులకు పతకాల ధ్రువపత్రాలు అందజేత



**జహీరాబాద్, జనవరి 26 (మన వార్తా):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీ పతకాల అందజేతలో భాగంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. జహీరాబాద్ మండలం చిరాగ్ పల్లి లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్లు భావణాల శాఖా ప్రత్యేక కార్యదర్శి హరిచందన ఐఏఎస్, అదనపు కలెక్టర్ మాధురి, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో అర్హులకు సంక్షేమ పథకాల ధ్రువ పత్రాలు అందజేచేశారు. కార్యక్రమంలో ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంపిడిఓ, అగ్రికల్చర్ అధికారులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సోం(పల్లెల్లో) ప్రజాపాలన పథకాలు ప్రారంభోత్సవం

- ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో మురిసిపాయే ముసలవ్వ..
- కొత్త రేషన్ కార్డుల మంజూరు తో చిందులేసిన కొత్త జం ...
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో ఆనందంలో అక్క చెల్లెలు..
- ఇందిరమ్మ రైతు భరోసాతో నృత్యం చేసిన రైతన్నలు ...

**(బూర్గంపాడు/ మనవార్త,26, జనవరి, 25)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సోంపల్లిలో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాఏర్పాటు చేసిన నాలుగు పథకాలను ప్రారంభించిన పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మొదటిగా ఇందిరమ్మ ఇల్లు, రెండవదిగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మూడోదిగా కొత్త రేషన్ కార్డులు, నాలుగవదిగా ఇందిరమ్మ రైతు భరోసా పథకాల పత్రాల ప్రకటనలతో దద్దరిల్లిన ప్రజా పాలన వేదిక ప్రాంగణం ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సోంపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా ప్రకటించడం విశేషం. సోంపల్లి గ్రామా అభివృద్ధికి ఎన్నికోట్ల రూపాయల నిధులనైనా విడుదల చేయడానికి తను సిద్ధంగా ఉన్నట్టు ఈ సభముఖంగా అక్క చెల్లెమ్మలకు, అన్నదమ్ములకు, అవ్వ తాతలకుతెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలన్నీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని అర్హులై ఉండి పేర్లు రాకపోతే అధైర్య పడొద్దు దరఖాస్తు ఇవ్వండి సంబంధిత అధికారులు మంజూరు చేస్తారు అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారని రాబోయే రోజుల్లో ముందుంది మరింత పండుగ వాతావరణం అని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం సోంపల్లి గ్రామ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా సేవలను గుర్తించి పానేం సురేష్ కు ప్రశంసా పత్రం



**వాజేడు జనవరి 26 మనవార్త**

ఎన్పీడీసీఎల్ ఆన్ మ్యాన్ సురేష్ కు ప్రశంసాపత్రాన్ని అందజేసిన వెంకటాపురం ఎడిఈ స్వామిరెడ్డి. వాజేడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన పానేం సురేష్ ఆన్ మ్యాన్ గా కరెంట్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్నాడు. 76 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా కరెంట్ శాఖలో విధి నిర్వహణలో మంచిగా పనిచేస్తున్నాడని తన సేవలను గుర్తించి ఐటిడీఏ ఏటూరునాగారం ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా ప్రశంసా పత్రం ఇవ్వగా వెంకటాపురం ఏ డి ఈ చేతులమిదిగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా సురేష్ కు ప్రశసా పత్రాన్ని అందచేశారు. ఎడీఈ స్వామి రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి గొప్ప అవార్డ్స్ మరి ఎన్నో తీసుకోవాలని ప్రజలకు అనువుగా తమ పని తీరుని మెరుగు పరుచుకోవలని అన్నారు. ఈ కార్యక్రమం లో వాజేడు ఏ ఈ హర్షద్ హమ్మద్, వెంకటాపురం ఎల్ ఐ వీరాస్వామి, ఏ ఎల్ యం ఫరీద్, దిలీప్, వంశీ, పాషా, ఆర్టిజన్ సతీష్, కిరణ్, వర్కర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**జనవరి 26 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి మండలం లోని తొటపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మూడు కుటుంబాలను పరామర్శించి వారి పిల్లల చదువుకు పూర్తి బాధ్యతను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చదివిస్తానని చెప్పడంతో పాటు మృతుల కుటుంబానికి ఆర్థికసహాయాన్నిఅందించడంజరిగింది. అదేవిధంగా ఎల్లికట్ట గ్రామంలోని చెన్న కేశవ స్వామి దేవాలయానికి మరియు హనుమాన్ దేవాలయానికి తన ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘంఅధ్యక్షుడుసూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు మధు, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు గణేష్ మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి బి.ఆర్.ఎస్. నాయకులు బీమ్ బీమయ్య గుమకొండ రాజు కిషోర్ రామకృష్ణ ఆంజనేయులు పూరి రమేష్ ప్రవీణ్ కృష్ణ నాగరాజు పర్వతలు ఆనంద్ శ్రీను నాయక్ మాజీ సర్పంచ్ సుశీల హనుమంత్ యానాక్ రమేష్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**-రాజ్యాంగ పరిరక్షణ పౌరుల భాద్యత...**

**-సోషల్ ఆక్టివిస్ట్: అభిలాష్ గౌడ్‌లి..**

**శంకరవట్నం:జనవరి26(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలకు బహుమతులు సోషల్ అక్టీవిస్ట్ యూత్ సెక్రెటరీ అభిలాష్ గౌడ్ అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా స్వామ్య హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత పౌరులుగా మన అందరి బాధ్యత అని ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్రం,సమాన హక్కులు, శాస్త్రీయ దృక్పథం,లౌకికత్వం, బావ ప్రకటన స్వేచ్ఛ,జీవించే హక్కు,పరిపాలన వ్యవస్థ కేవలం రాజ్యాంగం అమలు ద్వారానే మనం సాధించుకున్నామని వాటిని పరిరక్షించడం పౌరులుగా మన అందరి కర్తవ్యం అని అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏనుగుల అనిల్,వాకర్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్ వంగోజు సంపత్,ఆదర్శ యూత్ అధ్యక్షుడు చెరుకు శివ,సీనియర్ క్రీడాకారులు మొహిన్ ఆదర్శ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జనవరి 26బీ హన్మకొండ జిల్లాబీ నడికుడ మండలంబీ ( మన వార్త ప్రతినిధి రమేష్ )**

హన్మకొండ జిల్లా నడికుడ మండలం నార్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ చైర్మన్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు స్కూల్ పిల్లలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు, యూత్ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి జాతీయ జెండాను ఎగురవేసి శు భాకాంక్షలు తెలియజేశారు. రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను అలాగే మనం పొందుతున్న హక్కులను వివరించే సందర్భంగా నిర్వహించే గణతంత్ర వేడుకలను అందరు ఎంతో ఘనంగా నిర్వహించుకోవాలని అతిపెద్ద రాజ్యాంగ మన భారత రాజ్యాంగం ప్రసిద్ధి చెందిందని సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు.


## ఎంపిడివో శశికలకు మరియు ఐకెపి సిసి వోల్లాల వెంకటేశంకు ఉత్తమ పురస్కారం..



**ఇల్లంతకుంట జనవరి: 26 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎంపిడివో శశికలకు,ఐకెపి సిసి వోల్లాల వెంకటేశం గౌడ్ కు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చేతులు మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి పలువురు అభినందనలు తెలిపారు.

# పాఠశాలకు సానిటరీ పాడ్ బర్నింగ్ మీషన్



**ఇల్లంతకుంట జనవరి: 26 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు గణతంత్ర దినోత్సవాన్నిపురస్కరించుకుని పాఠశాలకు సానిటరీ పాడ్ బర్నింగ్ మిషన్ బహుమతిగా అందజెశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చదుకున్నపాఠశాల,ఉపాధ్యాయులకు ఎంతో ఋణపడి ఉన్నామని,ఇలా తమ పాఠశాలకు కానుకను అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థుల మామిడి రజినీకాంత్,యండి సయ్యద్,మామిడి పర్శరాముబొల్లం ధనుంజయ్,కసుపాక కిషన్,వోరెం విజయ్ చందర్,యేనుగుల శ్రీనివాస్,మంథ రాజు పాల్గొన్నారు.

## యాదవ సంఘం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..




**ఇల్లంతకుంట జనవరి:26 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లి గ్రామం యాదవ సంఘం లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి యాదవ సంఘం ప్రెసిడెంట్ దాసరి ఎల్లయ్య జాతీయ జెండాని ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కేటీఆర్ సేన మానకొండూరు సోషల్ మీడియా అధ్యక్షులు ఓరుపుల రాములు యాదవ్,ప్రధాన కార్యదర్శి ఓరుపుల పరుశరాములు,ఎలుక పెల్లి రాజు,ఓరుపుల చంద్రయ్య,పత్రి అంజయ్య,తదితరులు పాల్గొని యాదవ సంఘం సభ్యులకు గ్రామ ప్రజలకు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి ఈ కార్యక్రమాన్ని ముగించారు.

# ఘనంగా స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణ మహోత్సవం...



**-వైభవంగా స్వామివారి తిరువీధి ఉత్సవం...**

**-సహస్ర దీప కాంతుల నడుమ ఉయ్యాలలో భక్తులకు దర్శనమిచ్చిన స్వర్ణగిరీశుడు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా వేకువ జామున సుప్రభాత సేవతో మొదలై సాయంత్రం సహస్ర దీపాలంకరణ వరకు కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం రోజు ఉదయం 7 గంటలకు అనంత నామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సువర్ణభరిత వజ్రాభరణాలతో , సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి విశిష్ట కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 6 వేల మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం స్వామివారిని ఆలయ అర్చకులు కర్పూర మంగళహారతులను సమర్పించగా భక్తులు నయనా నందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ మురళీకృష్ణలు తెలియజేశారు.

# స్వర్ణగిరి క్షేత్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు....



**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో ఆదివారం రోజు ఆలయ సిబ్బంది మరియు ఆలయ అర్చక స్వాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా స్వర్ణ గిరి దివ్య క్షేత్రానికి విచ్చేయుచున్న భక్తజన కోటి భక్తులకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయానికి విచ్చేయుచున్న భక్తులకు సకల ఏర్పాట్లు కల్పించడంలో మా వంతు పాత్రగా మేము కృషి చేస్తామని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని , భక్తుల సౌకర్యార్థం వారికి సహకరిస్తామని తెలిపారు. అనంతరం ఆలయ సిబ్బంది మరియు అర్చకులు ఒకరినొకరు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ స్వీట్లలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ మురళీకృష్ణలు ఆలయ సిబ్బందికి అర్చక స్వాములకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు- ఘనంగా వీడ్కోలు సన్మానం



**జనవరి 26 మన వార్తా ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు,కల్వకుర్తి బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ జాతీయజెండా ఎగరవేశారు, కార్యక్రమంలో కల్వకుర్తి బిజెపి మండల శాఖ అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, తదనంతరం కల్వకుర్తి పట్టణ బిజెపి మాజీ అధ్యక్షులు లిబోడ నరసింహ కి ఘనంగా వీడ్కోలు సన్మానం చేశారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాకు ఈఅవకాశం కల్పించిన బిజెపి పార్టీకి సహకరించిన నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండేల రామచంద్రారెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నీరు కంటి రాఘవేందర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శేఖర్ రెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవిగౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి నరేష్ చారి, నాయకులు పెద్దారి విజయ్, వాగులదాస్ నరేష్ గౌడ్,కొల్లూరి శ్రీధర్,గిడ్డి నర్సిరెడ్డి, గణేష్,లక్ష్మీ నరసింహ,సాయి, అరవింద్, మహేష్, ఏబీవీపీ ప్రశాంత్ యాదవ్, శ్రీను,మహేష్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కాసాని ఐలయ్యకి ఘనంగా నివాళులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 26( మన వార్త ప్రతినిధి )**

సిపిఎం మహా నాయకులు సుజాతనగర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కామ్రేడ్ కాసాని ఐలయ్య గారికి నివాళులు అర్పించిన ఏ ఎస్ జె జిల్లా కమిటి చైర్మెన్ ఎం ఏ రజాక్, అధ్యక్షులు షేక్ అబ్దుల్ కరీమ్, ఎండి గౌస్ మొయినుద్దీన్, యాకుబ్ ఖాద్రి, షేక్ నయీమ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు....



**గంభీరావుపేట, జనవరి 26 మన వార్త ప్రతినిధి**

76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాలలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛంద సంస్థలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ లగిశెట్టి భూపతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అనుముల రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శ్రీకాంత్, సింగిల్ విండో మరియు అంబేద్కర్ ఎదుట నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, విగ్రహం, మేజర్ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి లక్ష్మణ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ గౌరీ నేని నారాయణరావు, కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యాలయాలలో అధ్యక్షులు హమీద్, పాపగారి వెంకటస్వామి గౌడ్ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రభుత్వ పాఠశాలలు స్వచ్ఛంద సంస్థలను జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు వేసిన జాతీయ నాయకుల వేషధారణ సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## వృద్ధాశ్రమంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**-కల్వకుర్తి పట్టణంలోని వృద్ధాశ్రమంలో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, నిర్వాహకులు పి.వెంకటయ్య, నాయకులు...**

**కల్వకుర్తి,జనవరి 26. మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని పీబిఎస్, ప్రభుత్వ వృద్ధాశ్రమంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను వృద్ధాశ్రమ నిర్వాహకులు పి వెంకటయ్యతో కలిసి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఆవిష్కరించారు. అంతకుముందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటాలకు వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వృద్ధాశ్రమ నిర్వహణకు చేయుతగా నిలుస్తామని ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బట్టలను నిర్వాహకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి , నాయకులు జమ్ముల శ్రీకాంత్, ఆంజనేయులు, వృద్ధులు,హెూం -కో ఆర్డినేటర్ పద్మ, అసిస్టెంట్ హెూమ్ కోఆర్డినేటర్ పరమేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ద్వారానే గణతంత్ర సిద్ది



**-మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం..**

**లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి )**భారత రాజ్యాంగం ద్వారానే దేశ ప్రజలకు గణతంత్రం సిద్ధించిందని, రాజ్యాంగం రక్షణకు కృషి చేస్తామని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఇటిక్యాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజుతో కలిసి అయన మాట్లాడుతూ.. రాజ్యాంగం దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు వచ్చాయాని, ప్రత్యేకంగా భావప్రకటన స్వేచ్ఛ లభించిందన్నారు. అంబేద్కర్ యువజన సంఘం చేస్తున్న పలు కార్యక్రమాలను అయన అభినందించారు. రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు మాలెం చిన్నన్న, మాజీ మండల అధ్యక్షులు తొగరు కాంతయ్య, దొంత నర్సయ్య,గోల్కొండ సత్తయ్య, మండల ఉపాధ్యక్షులు భైరం లింగన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, న్యాయవాది చాతరాజు శివప్రసాద్, చిన్న రమేష్, పట్టణ ఉపాధ్యక్షుడు కండె మొగిలి, తొగరు ప్రసాద్, దొంత చందు,పెండెం అశోక్, చెన్న కిరణ్, ఎనగందుల లక్ష్మణ్, గడమళ్ళ చెంద్రయ్య,నిరటి మొగిలి, మహేందర్, శేఖర్, శ్రీకాంత్, రాజు, దిలీప్, రాజమొగిలి, రవి.

## జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు....



**జమ్మికుంట, జనవరి 26( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజరాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు సౌడమల్ల యోహన్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఏబూసి సంపత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, అరికెల భానుచందర్, కోశాధికారి సుధాకర్, సహాయ కార్యదర్శి ఖాజా ఖాన్, వలిపి రెడ్డి శ్రీనివాస్, కందుకూరి రాజు, కొక్కుల శ్రీరాములు, కొలుగూరి నరేష్, ఎండి రఫీ, రచ్చ రవికృష్ణ, నాగపురి రాజు, వంశీ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం..



**జమ్మికుంట, జనవరి 26( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మూడు రంగుల త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు.పోలీసు స్టేషన్ లో సీఐ వరంగంటి రవి ,మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహమ్మద్ అయాజ్,తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమేష్ బాబు,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ,సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ సంపత్, వ్యవసాయ కార్యాయలం లో సెక్రెటరీ మల్లేశం, ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు, కుల సంఘాలు, ఆటో యూనియన్, మహిళా సంఘాలు, యువజన సంఘాలు,యూనియన్ల,ఆధ్వర్యంలో వాడవాడలా జెండాలను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## బీ జె పి నాయకులు జండా ఆవిష్కరణ..



**జమ్మికుంట, జనవరి 26( మన వార్త ప్రతినిధి):**76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట లో పార్టీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, కంకణాల రమా రెడ్డి,పల్లపు రవి, దొంతుల రాజ్ కుమార్, మోడెం రాజు, ఇటుకాల స్వరూప, ఆప్పం మధు యాదవ్,గండికోట సమ్మయ్య,రావుల శ్రీనివాస్,ఎదులపురం అశోక్,బచ్చు శివకుమార్, కోండ్ల నగేష్, యాంసాని సమ్మయ్య,బల్సుకురి రాజేష్,కైలాసకోటి గణేష్,బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్,గర్రెపల్లి నిరూప రాణి, శనిగరపు రవి, ఎనమనగండ్ల రామస్వామి,దేవులపల్లి నవీన్, శ్రీవర్తి అఖిల్, ఉడుగుల మహేందర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, గుర్రం పరుశురాం,శ్రీవర్తి ప్రవీణ్,ముకుంద సుధాకర్,మోతే అర్జున్,పోలు అన్నమయ్య, సిరియాల విజయ్, పాల నర్సయ్య, పుల్లూరి ప్రశాంత్, కవ్వంపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రాన్ని అందుకున్న జమ్మికుంట కమిషనర్..




**-జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం...**

**జమ్మికుంట, జనవరి 26( మన వార్త ప్రతినిధి):**

ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పత్రాన్ని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అందుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటి పన్ను వసూళ్లలో అగ్రగామిగా, జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమాలు అత్యున్నతంగా, నిర్వహించినందుకు గాను , జిల్లా వ్యాప్తంగా మేప్మా కార్యక్రమంలో ముందుండి నడిపించినందుకు గాను విధులను సమర్థవంతంగా నిర్వర్తించినదుకు ప్రభుత్వం సేవలను గుర్తించి ఉత్తమ అధికారిగా జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గా మహమ్మద్ అయాజ్ ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రంతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా కమిషనర్ అయాజ్ తనకు ఈ గుర్తింపు రావడానికి నా ఉద్యోగుల సహకరమేనని ఆయన తెలిపారు. ఈ సత్కారానికి కృషి చేసిన, మిత్రులాంటి ఉద్యోగులకు, పట్టణ ప్రజలకు పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం ...



**జమ్మికుంట, జనవరి 26( మన వార్త ప్రతినిధి):**

ప్రమాదవశాత్తు గాయపడి క్షతగాత్రునిగా మిగిలిన పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల%శీ% చిన్న రాతిపెల్లి గ్రామానికి చెందిన బందేల రాజశేఖర్ (మనం దినపత్రిక పెద్ద పెల్లి స్టాప్ రిపోర్టర్ )ఈనెల 4 నా విధులు నిర్వర్తించుటకు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోకి వెళుతుండగా తన ద్విచక్ర వాహనం నుండి క్రిందపడి తీవ్ర గాయాలు అవడంతోశస్త్ర చికిత్స ద్వారావైద్యులు ఆయన కుడి కాలు తొలగించారు.విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు సౌడమల యోహాన్ ,ఏ బూసి సంపత్ ఆధ్వర్యంలో రాజశేఖర్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్బంగా టిడబ్ల్యు జెఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉండి తోడ్పాటు అందించాలని ,అలాగే జర్నలిస్టు సంఘాలు కూడా శక్తి వంచన లేకుండా ఆర్థిక సహాయాన్ని అందించి చేయూతనివ్వాలని కోరారు.ఆ తర్వాత ఎస్ ఆర్ కే డైరీ చైర్మన్ బండారి మారుతి కూడా తమ సంస్థ ద్వారా గాయపడిన జర్నలిస్టు కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఫోన్ ద్వారా క్షతగాత్రుడిని పరామర్శించిన మారుతి మాట్లాడుతూ భవిష్యత్తులో ఏ జర్నలిస్టుకు ఏ ఆపద ఎదురైన అందుబాటులో ఉండి ఆదుకుంటానని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులతో పాటు , సంఘం సభ్యులు వలిపిరెడ్డి శ్రీనివాస్ ,ఎండి ఖాజఖాన్ ,రచ్చ రవి కృష్ణ ,ఎండి రఫీ ఖాన్ లతోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు .

## టిపిటిఎల్ఏ అధ్యక్షుడి గా రహమాన్ విజయం..



**జమ్మికుంట,జనవరి26( మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్- టిపిటిఎల్ఏ అధ్యక్ష పదవికి ఎన్నికలు ఆదివారం జమ్మికుంట పట్టణంలో లోటస్ పాండ్ స్కూల్ ఎన్నికలు నిర్వహించారు.. నిర్వహించిన ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు పోటీ పడగా మొత్తం ఓట్లు 479కి కాను 423 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఇందులో రహమాన్ కి 233 ఓట్లు, స్వర్ణలతకి 102 ఓట్లు, జగన్ కి 85 ఓట్లు వచ్చాయి.. మహమ్మద్ రహమాన్ తమ సమీప అభ్యర్థి పైన 131 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు.. ఈ ఎలక్షన్ కి ఎన్నికల అధికారి గా లోటస్ పాండ్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు ఎన్నికల కమిటీ సభ్యులు కొండ విజయ్,చుక్క భాస్కర్, నల్ల శ్రీనివాస్ రెడ్డి, చింతం రాజేందర్, మేకల శ్రీనివాస్ యాదవ్ లు వ్యవహారించారు. ఎన్నికల్లో జమ్మికుంట పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులు లెక్చరర్ అందరూ పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గెలుపొందిన రహమాన్ కి ఎన్నికల అధికారి కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు అధ్యక్షత ధ్రువీకరణ పత్రం అందించి అభినందించారు.. కార్మిక సంఘ నాయకుడు సామ్రాజ్యం లు అభినందించారు.ఈ సందర్భంగా అధ్యక్షునిగా గెలుపొందిన రహమాన్ మాట్లాడుతూ నన్ను నమ్మి భారీ మెజారిటీతో గెలిపించిన నా టిపిటిఎల్ఎ కుటుంబ సభ్యులందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్న అని, ఎన్నికలలో నేను మీకు ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేర్చి సంఘ అభివృద్ధి కోసం సభ్యుల సంక్షేమం కోసం పనిచేస్తానని, నన్ను గెలిపించిన మిత్రులు శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నని అన్నారు.ఈ ఎన్నికలలో జమ్మికుంట పట్టణంలోని పాఠశాలల, కళాశాలలో ఉన్న టీచర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ పురస్కారం అందుకున్న మున్సిపల్ శానిటరీ జవాన్ ప్రతాప రాజు




**హుజురాబాద్, జనవరి 26( మన వార్త ప్రతినిధి):**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉత్తమ ఉద్యోగులకు కరీంనగర్ పరేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా అవార్డుల అందజేత కార్యక్రమం జరిగింది. హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో సానిటరీ జవాన్ గా పనిచేస్తున్న ప్రతాప రాజు, సిస్టం మేనేజర్ సాయికుమార్, మెప్మా విభాగంలో పని చేస్తున్న పసుల స్వప్న లకు ఉత్తమ ప్రతిభ ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ పమేల సత్పత్తి చేతుల మీదుగా అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగ పురస్కారం అందుకున్న ప్రతాప రాజు కు పలువురు ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.